ఆంధ్రజ్యోతి వారపత్రిక, స్వాతి తెలుగు కథానిలయం, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో 3,000 రూ. గెలుపొందిన (ద్వితీయబహుమతి) కథ

--కె.వరలక్ష్మి

"ఇదివరకు పంచాయతీ అంటే ఇలాగుండేదా, కాకిసేత కవురంపిత్తే ఒచ్చి వాలిపోయీవోరు జెనం" – అసహనంగా కుర్చీలో అటూ ఇటూ కదిలి ఆర్పేసిన చుట్టని మళ్ళీ వెలిగించాడు సర్పంచి. "ఎనిమిది గంటలకి పంచాయితీ మొదలవుద్దని పెప్తే తొమ్మిది కావత్తాంది, అసలైనోళ్లే అయిపులేకుండా పోతే ఎలాగయ్యా, ఎబ్బెబ్బే.."

"మావయ్యా, అందరికీ టీలు పంపించమంటావేమో అడగమంటందమ్మ" జారిపోతున్న నిక్కర్ని ఓ చేత్తో పైకి లాక్కుంటూ ఎదురింటి గుమ్మం లో ప్రత్యక్షమయ్యాడు ఎనిమిదేళ్ళ కుర్రాడొకడు. ఇప్పుడు జరుగుతున్న చర్చంతా ఆ ఇంటిని గురించే.

"ఈ డెవడీ బుడ్డోడు?"

"మా అక్క కొడుకండి, ఆఖరోడు" అన్నాడు రామ్మూర్తి.

"మన సుబ్బులు కొడుకే? ఎంతమంది పిల్లలూ?"

"నలుగురండి, ఇద్దరాడ, ఇద్దరు మొగ"

"నీ బావ పోయేటకాదూ ఆ మధ్య, ఈళ్లందర్నీ ఇక్కడికి తీసుకొచ్చేసేరా?"

"లేదండి, మాయమ్మ పోయిందనొచ్చేరు. ఏదో ఆళ్లున్న ఊళ్ళోనే ఆ పిల్లల్నేసుకుని అలాగ పాట్లుపడతందండి"

"వస్తన్నాడొస్తన్నాడు" అన్నారెవరో. వీధి చివర మలుపుతిరిగి వస్తున్న శంకర్రావుని చూసారందరూ. స్తంభానికి చేరబడి తలదించుక్కూర్చున్న రామ్మూర్తి కళ్ళు పైకెత్తి తమ్ముణ్ణి దీర్ఘంగా చూశాడు. కాఫీ రంగు పేంటులో తెల్లచొక్కా ఇన్షర్ట్ చేసుకుని నిగనిగలాడే బూట్లు వేసుకుని పేంటు జేబుల్లో చేతులుంచుకుని స్థిమితంగా నడిచి వస్తున్నాడు శంకర్రావు.

"ములిగిపోయేవోడికీ, ఒడ్డునున్నోడికీ తేడా అదే" అన్నాడు కనుబొమల్తో రామ్మూర్తి నీ శంకర్రావునీ పక్కనున్న వాడికి సైగచేసి చూపిస్తూ పరశురామం గారు. ఆయన స్కూలు టీచరు. ఇరవై ఏళ్ళుగా అదే వూళ్లో పని చేసి రిటైరయ్యాక అక్కడే స్థిరపడ్డాడు. పంచాయతీ మెంబరుగా ఆయన్నీ పిలుస్తుంటారు. చిన్నదో పెద్దదో ఉద్యోగమంటూ ఉంది కాబట్టి శంకర్రావు ఒడ్డున ఉన్నవాడు ఆయన దృష్టిలో.

"పిన్నొచ్చిన పదిమంది కూడా రాలేదే ఇయ్యాళ" అన్నాడు సర్పంచిగారు.

"ఈ రోజుల్లో ఎవరికండీ ఇలాంటి యవ్వారాలమీద ఆసక్తి? టీవీలొదిలి వొస్తన్నారా జెనాలు!" పెదాయన మునసబుగారు నిరసనగా కాండ్రించి ఉమ్మేసేడు.

"అసలైనోళ్లిద్దరూ ఒక్కేసినట్టేగదా, కానిచ్చేద్దాం పట్టండి"

శంకర్రావు నేరుగా పంచయాతీ ఆఫీసు వరండాలోకొచ్చి విన్నట్లాగా బల్ల మీద కూర్చోబోయి, అన్నగారు కింద కూర్చున్నాడని గమనించి ఆగాడు. రెండడుగులు వెనక్కి నడిచి మరో స్తంభానికి చేరబడి నిల్చున్నాడు. జేబుల్లోంచి చేతుల్ని మాత్రం తియ్యలేదు.

"ఆ పంట్లాం జేబుల్లో పిస్తోళ్ళేవైనా ఎట్టుకొచ్చేవేంట్రా శంకరం, ఆ సేతులు తియ్యెసె" అన్నాడు బావ వరసైన రాజులయ్య.

శంకర్రావు వెంటనే చేతుల్ని బైటికి తీసేసి ఒక్క నిముషం ఏం చేయాలో తోచనట్టు గోళ్లు గిల్లుకుని, ఈసారి చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

అంతసేవూ అన్నే గమనిస్తున్న సర్పంచి గోడకేరాసి చుట్టని ఆర్పేసి రెండువేళ్లతో దాని అంచుల్ని సరిచేస్తూ "ఏరా శంకరయ్యా, ఆదేవన్నా మీ బస్తీ అనుకున్నావేంట్రా, పంచాయితీ ఎనిమిది గంటలకంటే స్తిమితంగా ఎనిమిదిన్నర దాటేకొచ్చేవు" అన్నాడు.

"రోడ్డు చివర హోటలుకెళ్ళి కాఫీ తాగివచ్చేసరికి కొంచెం ఆలీసెమైంది" అన్నాడు అతి కేజువల్‌గా శంకర్రావు.

"ఆడికీవూళ్లో అన్నా వదినా అప్పుడే చచ్చేరనుకుంటన్నాడు చూడండి. హోటేలుకెళ్ళి కాఫీ తాగి వస్తున్నాడంట" రామ్మూర్తి మొహం ఉక్రోషంతో కంద గడ్డలాగైపోయింది. కళ్లల్లో నీళ్లొక్కటే తక్కువన్నట్టుంది.

"పోన్లే పోన్లే, ఆడిజేబులో డబ్బులలా గేడిపిస్తన్నై. కాఫీకి రోడ్డు చివరికి, భోజ

# పంపకం



వానికి బస్తీకి ఓటేలు క్లొస్తాదు, అదా డిష్టం. అసలు విషయానికొద్దారి. నువ్వి లాగొచ్చి బల్లమీద కాచో రామ్మూర్తీ, ఆడలాగెంత సేవుపంచుమంటాడు" అన్నాడు పర్వంచిగాటు.

రామ్మూర్తి లేచొచ్చి బల్లమీద చతికిలబడ్డాడు. ఎదురుబల్లమీద శంకర్రావు కూర్చున్నాడు. అతను అన్నగారి వైపు చూడనైనా చూడటంలేదు.

"ఏవంటావురా శంకరం?" అన్నాడు మాటిగా విషయానికొస్తూ మునసబుగారు.

"ఏవంటాను, నేననేదేదో విన్ననే చెప్పేను. పదే పదే ఇదే ప్రశ్నవేసి టైం వేస్టు చేస్తున్నారెందుకో నాకర్థం కావడం లేదు.

"అది కాదురా, రామ్మూర్తి ఆడపిల్లలు గలోడు. నీకా ఇద్దరూ మొగపిల్లలే. నువ్వు కాస్త ఆలోచించి అడగమని కదా విన్నట్నుంచి మేం పోరతన్నాం"

"మరలాంటప్పుడు ఈ వాటాలిలా గెందుకేసేరు? చిన్నోడివి ముందుగా నన్నే ఎంచుకోమని ఎందుకన్నారు, ఆయన్నే ముందుగా కోరుకోమనక పోయేరా! మళ్లీ ఇపుడీ మతలబులేంటి?" విస్పూరంగా అన్నాడు శంకర్రావు. "నీకిద్దరు మొగపిల్లలున్నారని పదేపదే రొక్కిస్తున్నారెందుకు, ఈ కాలంలో మొగపిల్లలకే ఖర్చు ఎక్కువౌతూంది తెల్సా! ఆడపిల్లలకి పెళ్ళిళ్ళ



"ఈ రాజకీయాలేం
నాకేం
తెలీవని అనుకోకండి.
మీరూ మీరూ ఒక ఊళ్ళో
ఉంటున్నారు. అందుకే
అందరూ కలసి
ఒకే మాట
మీద నిలబడి
ఆయన తరపున
మాట్లాడుతున్నారు".

చేసి అత్తోరిoకి పంపించేస్తే గాడవాదిలి పోతుంది. మొగవెధవలకలాగ కాదే, చిన్నప్పట్నుంచి కాన్వెంటు చదువులూ, షోకులూ, పైన ఉద్యోగం వచ్చేదాకా ఆళ్ళపెంపకమూ... ఎంత ఖర్చో తెల్సా'

"ఓసోస్, నాకు తెలవకడుగుతాను, మరి మీ అన్నయ్య నిన్నల్లాగ పెంచలే దేంట్రా?" అన్నాడు రాజులయ్య.

"ఆరోజులు వేరు..." నీళ్లు నమిలాడు శంకర్రావు.

"మనుషల్లో ప్రేమలూ ఆప్యాయతలూ ఉండాలిగాని ఏ రోజులూ వేరు కావురా శంకరం. కూలీనాలీ చేస్తతావే ఆ ఎకరం కొండ్రా, ఆ రెండు గదుల ఇల్లూ సంపాదించడానికి మీ అయ్య ఎన్నిపాట్లు పడ్డాడో మీకు తెలవదు. నాకు తెలుసు. నీ చిన్నతనంలోనే మీ అయ్యపోతే మీ అన్న రామ్మూర్తి రెక్కల కష్టంచేసి, తినీ తినకా ఆటిని నిలబెట్టేడు. మొదట్నుంచీ బస్తీల్లో ఆస్టళ్ళలో చదువుకున్నోడివి, చదువవుతూనే నాలుగు రాళ్ళు సంపాదించే ఉద్యోగంలో చేరినోడివి కాబట్టి నీకి పల్లెటూళ్ళలో బతుకులెంత గడ్డుమారి పోయేయో తెలవదు. పెద్దోణ్ణి నేనెందుకు చెప్తున్నానో విను"– శంకరం నిన్నటంత పెడసరంగా లేడని చూస్తూనే పసిగట్టాడు ముసలాయన. అందుకే నచ్చచెప్పడానికి పూనుకున్నాడు. ఉన్నట్టుండి శంకర్రావుకెందుకో చిన్నన కోపం వచ్చింది. "ఈ రాజకీయాలేం నాకు తెలవని అనుకోకండి. మీరూ మీరూ ఒక ఊళ్ళో ఉంటున్నారు. అందుకే అందరూ కలిసి ఒకే మాట మీద నిలబడి ఆయన తరపున మాట్లాడుతున్నారు. అయినా ఇదేం పంపకాలెయ్యడం! సగం ఇల్లు, సగం పొలం పంచొచ్చుగా! పుట్టి పెరిగిన ఇంటిమీద నాకు మాత్రం మమకారం ఉండదా?"

ముసలాయన పగలబడి నవ్వేడు. నవ్వి నవ్వి కళ్ళల్లో నీళొచ్చాక ఆగేడు.

అందరూ ఆయనవేపే చూస్తున్నారు.

"ఒరేయ్ బాబూ, ఈ ముసిలోడేంట్రా ఉన్నదున్నట్టు మాట్లాడుతున్నాడని అన్నదమ్ములిద్దరూ అనుకుంటే అనుకోండిగానీ నేనొక్క మాటంటాను. మీకిద్దరికీ ఆ ఇంటిమీద అంత మమకారం ఎందుకుట్టిపడిపోతందో నేను చెప్తనా, ఆ ఇల్లు రెండు గదులదే గావచ్చు, ఆ ఇంటిచుట్టూ ఉన్న ఖాళీ స్థలం అరెకరం ఉంది. ట్రంకు రోడ్డు పక్కనంతా షాపులు పెరిగిపోయి ఆ స్థలానికి విలువ విపరీతంగా లేచిపోయింది. అమ్ముకుంటే లక్షలొస్తాయి లేదా షాపులు కట్టుకుంటే పెట్టిన పెట్టుబడి ఎడ్వాన్సుల రూపంలో వచ్చెయ్యగా వెలవెలా చెట్టునుంచి రాలిపడినట్టు అద్దె రూపాయలొస్తాయి. అందుకే రామ్మూర్తి చెప్పినట్టే పొలం ఒక వాటాకీ, ఇల్లొక వాటాకీ ఏసి పద్ధతి ప్రకారం చిన్నోణ్ణి కోరుకోమనగానే ఇల్లే కావాలన్నాడు. రామ్మూర్తి మట్టుకు రామ్మూర్తి తమ్ముణ్ణెలాగైనా ఒప్పించి ఆ ఇల్లే లాక్కోవాలని చూస్తున్నాడు. తల్లి పోగానే పంపకాలంటూ సిద్ధపడడానికి ముందు మీకో తోబుట్టువు ఆడదాయి ఉందనీ పెళ్ళిచేసుకుని పరాయింటికెళ్ళేవరకూ మీ ఇంటిచాకిరీ అంతా ఆయమ్మే చేసిందనీ, రోజంతా ఊరిమీదుండి పెరిగే మగోడికన్నా ఇల్లంటుకుని పెరిగిన ఆడపిల్లకే పుట్టింటిమీద మమకారం ఎక్కువగా ఉంటాదనీ మీ కన్పించిందా అసలు? తల్లి పోయినప్పుడు మీదపడి ఏడ్చిందెవర్రా, నువ్వా మీయన్నా? ఇంకా ముక్కుపచ్చలారని మీ బిడ్డల్ని తాత ఆస్తికి వారసుల్ని చేసేస్తున్నారే, మీ తండ్రి రక్తం పంచుకుపుట్టిన మీ తోబుట్టువు నలుగురు బిడ్డల్తో, భర్తలేక నానా అవస్థలూ పడుతుంటే, మీకేమైనా ఆ విషయం మనసులోకొచ్చిందా అసలు? అదేమంటే మా యక్క పెళ్లినాటికి ఆడోళ్ళకి ఆస్తిహక్కు లేదంటారు. హక్కుల మాట పక్కనెట్టి మనుషుల్లాగా ఆలోచించండ్రా. మీరింతంత గుంట పిల్లలప్పట్నుంచీ నాకు తెలుసు. చిన్నప్పుడు మీ కష్టాల్ని సుఖాల్ని పంచుకుంటూ మీ ఇంట మరో ప్రాణి పెరిగిందనే మాట నొకసారి మననం చేసుకోండ్రా..." – తను చెప్పాల్సిందింకేం లేనట్టు ముసలాయన కర్ర తాటించుకుంటూ లేచి నిలబడ్డాడు.

తొమ్మిదింటికల్లా అన్నం తినకోతే ఆయన ముసలిప్రాణం రెపరెపలాడుతుంది. అనుకోకుండా అన్నదమ్ములిద్దరి చూపులూ కలుసుకున్నాయి–

## పొగ తాగితే ఖబడ్దార్!

చట్టవిరుద్ధంగా పొగత్రాగేవారికి మూడు శతాబ్దాలకు పూర్వం తీవ్రమైన శిక్ష విధించేవారు. 17వ శతాబ్దంలో టర్కీ మురాద్ పొగ త్రాగేవారిని చంపేస్తానని బెదిరించేవాడు. ధూమపానం చేసే వేలాదిమందికి మరణదండన విధించాడు. వికలాంగులను చేశాడు. వారి ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకున్నాడు. అక్కడి 'ధూమపానశాల'లను దహించేశాడు. రాత్రిళ్లు మారువేషంలో నగరంలో విహరిస్తూ చట్టాన్ని పాటిస్తున్నారా లేదా అని స్వయంగా పరిశీలించేవాడు.

జర్మనీ ఇంకా ఐక్యం కానప్పుడు అక్కడ కొన్ని స్వాతంత్ర్య రాష్ట్రాలలో కావలివాళ్లు సారా తాగుతూ పొగతాగేవారికి ఎక్కడి కక్కడే రోడ్డుమీదే జరిమానా విధించి వసూలుచేసేవారు. అబిసీనియా (ఇథియోపియా)లో ధూమపానం చేసేవారికి ముక్కు తెగ కోయడమే శిక్ష, కాని ఈ నేరానికి ఇప్పుడు ఏ శిక్షా లేదు.

1615లో పర్షియన్ చట్టం ప్రకారం పొగత్రాగిన వారిని బలవంతంగా ఒంటెల పేడను కాల్చించి పొగను పీల్చించేవారు. కొన్ని సంవత్సరాల తర్వాత పొగ తాగే వాళ్ళ నోట్లో సీసం కరిగించి పోసేవారు. రష్యా జారుల కాలంలో పొగ తాగేవారి ముక్కులను, పెదిమలను కత్తితో చీల్చేసేవారు.

సుమారు 300 సం.ల క్రితం జపానులో ఎవరైనా పొగ తాగుతున్న నేరం మోపి రుజువు చేసినవారికి నేరస్తుని ఆస్తిని సంక్రమింపచేసేవారు. ఈ శిక్షకు లొంగకపోతే చీకటికొట్టులో పడేసేవారు.

ఈ విషయంలో బ్రిటిష్‌వారు ఇంత కఠినంగా ప్రవర్తించలేదు. వెల్లింగ్‌టన్ డ్యూక్ ప్రభువు హోటళ్ళలో పొగ కాల్చకూడదని ఆదేశించాడు. విక్టోరియా మహారాణి అతిథులు పొగ కాల్చకూడదని ఆదేశించింది.

–మామిడి మహేంద్ర విజయవాడ